వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 17 నవంబరు, 2023

# భువనగిరి బిజెపి ఎమ్మెల్యేగా తనకు ఒకసారి అవకాశం ఇవ్వండి..

# భువనగిరిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి:- దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఇటీవల మాదిగల విశ్వ రూప మహాసభా హైద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో జరిగిన ఈ సభా కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఎస్సి వర్గీకరణ బిల్లుకు సానుకూలంగా స్పందించి, ఒక కమిటీ నీ ఏర్పాటు చేస్తామని, ఎమ్మార్పీఎస్ తరుపున దాదాపు ఇరవై ఏళ్లుగా పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగకి మాదిగ ఉపకులాలకు, మాదిగ సామాజిక వర్గాలకు అనుకూలంగా ఎ బి సి డి వర్గీకరణకు సానుకూలంగా తాను నిర్ణయం తీసుకుంటామని,మంద కృష్ణ మాదిగ కి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పై సానుకూలంగా నిర్ణయం తీసుకున్న ప్రధాని మోడీ కి బడుగులంతా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హాయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంకు మోదీ 2.70 లక్షల కోట్లతో అభివృద్ధి చేశారని ఇందులో భాగంగా ముద్ర యోజన లో 15 వేల కోట్ల రుణాలు, జన్దన్ యోజన లో 90 లక్షల బ్యాంకు ఖాతాలు, ఉజల యోజనలో 20.72 లక్షలు ఎల్ఈడి బల్బుల పంపిణీ, స్వచ్ఛభార త్ లో 15 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం, ఆవాస్ యోజన పథకం కింద 2.15 లక్షల గృహాలు, అటల్ పెన్షన్ యోజన కింద 90,000 మంది నమోదు, విద్యుత్ ఉత్పత్తికి రూపాయలు 63 వేలకోట్ల మంజూరు, గ్రామ జ్యోతి యోజనలో 4 లక్షల ఇండ్లకు విద్యుత్తు, గ్రామ సడక్ యోజన కింద 21 25 కిలోమీటర్ల రోడ్లు, కృషిసంచాయి యోజన ప్రాజెక్టుల కింద 32. 700 కోట్లు మంజూరు, బీబీనగర్ ఏయిమ్స్ కు 1600 కోట్లు మంజూరు,బోనగిరికి కేంద్రీయ విద్యాల మంజూరు, రాయగిరి రైల్వే స్టేషన్ కు ఆధునీకీకరణకు కోసం 24.5 కోట్ల రూపాయల మంజూరు, బోనగిరి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి నిధులు మంజూరు, బోనగిరికి పాస్పోర్ట్ సేవా కేంద్ర మంజూరులతో పాటు ఎన్నో కేంద్ర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. అదేవిధంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలు అబ్బురపరిచే విధంగా చంద్రయాన్ యాత్ర విజయవంతం,రక్షణ శాఖ, విదేశీయులతో సత్సంబంధాలు ఏర్పరచుకున్న ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీదేనని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో ఎంతో మంది చేరుతున్నారన్నారు. భువనగిరి నియోజకవర్గం లో సేవ చేసేందుకు తనకు ఒక్కసారి భువనగిరి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ఎస్సి ముఖ్య నాయకులు,దళిత మోర్చ జాతీయ నాయకులు వేముల అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ,సుర్వి శ్రీనివాస్ గౌడ్,శివ, ఉడుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.





## పల్లె పల్లెకు బీఎస్పీ బహుజన రాజ్యం రావాలి అంటే అందరూ కలిసికట్టుగా పోరాడాలి బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి సర్దార్ వినోద్ కుమార్

### గడపగడపకు ప్రచారంలో బీఎస్పీ




ముథోల్ : ముథోల్ నియోజకవర్గం లోని తానూర్ మండల్. చుచుందా పాంగ్రి మహలింగి భామిని బెల్ తరొడ బోల్సా బోసి గ్రామాలలో ఇంటింటికి బిఎస్పి ప్రచారంలో భాగంగా తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సమన్యాయం అభివృద్ధి జరగాలంటే అది ఒక బహుజన రాజ్యం తోనే సాధ్యమని బహుజన సమాజ్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రగతి చెందుతుందని తెలిపారు. కెసిఆర్ గత పది సంవత్సరాల పాలనలో చేసింది ఏమీ లేదని నిరుద్యోగులను ముంచిన ప్రభుత్వం టిఆర్ఎస్ అని కేసీఆర్ ప్రభుత్వం అని వర్గాలప్రజలను మోసం చేసిందని నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోక నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు మేల్కొని తమ విలువైన ఓటును ఏనుగు గుర్తుకు వేసి బహుజన రాజ్యాన్ని తీసుకురావాలని బిఎస్.పి అభ్యర్థి సర్దార్ వినోద్ కోరారు ఆయన వెంట అనుచర వర్గం మద్దతు మద్దతుదారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కారు జోరు



ముస్తాబాద్ నవంబర్ .16 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో, బిఆర్ఎస్ పార్టీ ప్రచారం లో కల్వకుంట్ల తారక రామారావు భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసిన,ఇంచార్జ్ బి ఆర్ఎస్.పార్టీ సీనియర్ నాయకులు చీటి వెంకట నర్సింగరావు . ఈ కార్యక్రమం లో గ్రామా శాఖ అధ్యక్షుడు తాటాకర్ల ప్రభాకర్ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్ . బి ఆర్ఎస్.పార్టీ యూత్ అధ్యక్షులు వంగూరి దిలీప్ .బిఆర్ఎస్ .పార్టీ నాయకులు మహేష్ వెంకటేష్ మనీష్ బాబు శ్రీకాంత్ రమేష్ సతీష్ మహేష్ సుమన్ అంజి నితిన్ వెంకటేష్ ప్రచారంలో పాల్గొన్నారులి

%ళ11:05రావీ, 11/16/2023రి% ం91 94910 06518: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చాపగాని తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు శ్రీనివాస్ నాయక్ ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. చాపగాని తండా తో పాటు పెరుమాళ్ళ బండ తండా, తెల్లపలుగు తండాల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలతో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అండదండలతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తండాల్లో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, వారి దౌర్జన్యాలను అరికట్టడానికి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఇంటింటా ప్రచారంలో కార్యకర్తలు గుగులోతు రాజేందర్, గుగులోతు తిరుపతి( పవన్ ),గుగులోతు గుగులోతు గణేష్, భూక్యా భీమా, రాజేందర్,గుగులోతు కోమరి, గుగులోతు మహేందర్, గుగులోతు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారంలో జోరు పెంచుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ముస్తాబాద్ నవంబర్ .16 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో.కెసిఆర్. కారు గుర్తుకే మన ఓటు అంటూ అరటిపండ్ల వ్యాపారి వద్ద పోస్టర్ చూస్తూ ఓటు కేసీఆర్ చేయాలని వివరిస్తూ చెప్పడం జరిగింది బిఆర్ఎస్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని25 వార్డులోని 85,93,95,96 , కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్ గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎం ఎల్ ఏ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని భువనగిరి పట్టణ%శీ%లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్నికలప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గారంటీ లను అమలుచేస్తుంది పేదరికాన్నినిర్మూలిస్తుంది,అట్టడుగు వర్గాలను ఉన్నతశిఖరాలకు ఎదిగిస్తుంది,బంగారు భవిష్యత్తు నిర్మాణం చేస్తుంది, మహిళా సాధికారత యే కాంగ్రెస్ లక్ష్యం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఋణం తీర్చుకుందాం కాంగ్రెస్ కు ఓటేద్దాం కెసిఆర్ ను సాగనంపుదాం అని ప్రజలందరు కలసిరావాలని నడుంకట్టి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేద్దాం 85 బూతులో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు రావాలి గెల్వడంకోసం కార్యకర్తలు కృషి చెయ్యాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెండె లాల్ రాజ్ కాలేరు వినోద్ ,టైగర్ ఉపేందర్ , మాదాసు గోవర్ధన్ ,కాళ్యానాగరాజ్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చాపగాని తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు శ్రీనివాస్ నాయక్ ఇంటింటా విస్తృత ప్రచారం

చాపగాని తండా తో పాటు పెరుమాళ్ళ బండ తండా, తెల్లపలుగు తండాల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలతో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అండదండలతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తండాల్లో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, వారి దౌర్జన్యాలను అరికట్టడానికి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఇంటింటా ప్రచారంలో కార్యకర్తలు గుగులోతు రాజేందర్, గుగులోతు తిరుపతి( పవన్ ), గుగులోతు గుగులోతు గణేష్, భూక్యా భీమా, రాజేందర్,గుగులోతు కోమరి, మహేందర్, గుగులోతు మహేందర్ పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో రెండవ రోజు కాంప్లెక్స్‌లో సమావేశం

ముస్తాబాద్ నవంబర్ .16 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ .మండల నోడల్ అధికారి రాజిరెడ్డి సర్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పాఠశాలల లో తొలిమెట్టు కార్యక్రమ నిర్వహణ విద్యార్థుల లో సామర్థ్యాల అభివృద్ధి , ఎల్ ఐ ఎఫ్ ఈ. ఎస్.కె ఐ ఎల్ ఎల్ ఎస్.పెంపొందించుట, గ్రంథాలయం నిర్వహణ వంటి అంశాల మీద చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పోతుగల్ కాంప్లెక్స్ . హెచ్ఎం. రాదకిషన్, గూడెం కాంప్లెక్స్ హెచ్ఎం.రాజేశ్వరి, ఆర్ పి.లు శివశంకర్, శ్రీనివాస్, స్రవంతి , మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అభయమిస్తున్న హస్తం ఖాళీ అవుతున్న కారు

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో రోజురోజుకు పుంజుకుంటున్న హస్తం పార్టీ దంతాలపల్లి మండల రామవరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఉమ్మడి నర్సింహులపేట మలి దశ ఉద్యమ కారుడు మార్త శ్రీనివాస్ మరియు ఐదుగురు వార్డ్ మెంబర్లతో సహా సుమారు 60 కుటుంబాలు డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామచంద్రు నాయక్ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని పెద్ద తండాలో జోరుగా ప్రచారం



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజు ఆలేరు నియోజక వర్గం తుర్కపల్లి మండలంలోని పెద్ద తండా లో గ్రామంలో ప్రసంగిస్తున్న ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలనీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బారి సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు సునితక్క అభిమానులు బారి బైక్, కార్, వల్ల ర్యాలీ తో స్వాగతం పలికి,ర్యాలీ గా వెళుతున్న కార్యకర్తలతో పాటు టిఆర్ఎస్ పార్టీ తుర్కపల్లి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీ కోట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు పోవాలి.. హస్తం రావాలి

### దళిత బంధు, బిఆర్ఎస్ లీడర్లకు విందు

వాయిస్ టుడే /మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల నియోజకవర్గం బాల్ నగర్ మండల వివిధ గ్రామాలు ఎన్నికల ప్రచారం నిర్వహించిన జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన గెలిచిన వెంటనే ప్రతి తండాలో సేవాలాల్ మహరాజ్ గుడి అభివృద్ధి కోసం 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తాను. తెలిపారు ప్రతి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి , కు ఐదు లక్షలు ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పాలనలో ఎంతోమంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారు కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలు గడిచిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రాలే, దళితులకు దళిత బంధు రాలే, బీసీ బందు రాలే, పేదలకు మూడెకరాల భూమి రాలే, యువతకు అంతా ప్రవేటు కంపెనీలలో తమ జీవితాల కోసం కూలీలుగా పని చేస్తున్నారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులను మోసం చేసిన కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చిన తర్వాత విద్యార్థులకు న్యాయం చేశారని అన్నారు కేవలం కేసీఆర్ పరిపాలన ప్రభుత్వంలో బిఆర్ఎస్ దళిత బంధు డబల్ బెడ్ రూమ్ ఇల్లు పార్టీ లీడర్లకి దక్కాయి బాల్ నగర్ మండలంలో వివిధ గ్రామాలు తండాలాలు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ఉన్నారు బిఆర్ఎస్ లీడర్లు తప్ప పేద ప్రజల చెంతకు చేరలే బిఆర్ఎస్ లీడర్లు పేదల భూములు కబ్జా చేసి పేదల భూములను లాక్కున్నారని అన్నారు, జడ్చర్ల గడ్డ ఇసుక మాఫియా మైనింగ్ మాఫియా, కబ్జాలకు పాలు

పాలు పడుతున్నారు మళ్లీ బఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పేదల భూములు ధరణి పేరుతో అన్ని లాక్కుంటారని అన్నారు 2023 డిసెంబర్ 30న మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి 50 వేల మెజారిటీతో గెలిపిస్తారని కోరారు. సుమారు 50 మంది పైగా జనంపల్లి అనిరుద్ రెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం

ముస్తాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో సర్పంచ్ కల్వకుంట్ల వనజ ఆధ్వర్యంలోమోహినికుంట గ్రామంలో సుమారుగా 200లకు పైగా మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,అనంతరం రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ప్రగతి నివేదిక గ్రామీణ అభవృద్ధి కార్యక్రమాలు వివరించడం జరిగింది. మహిళలు కల్వకుంట్ల తారకరామారావు మద్దత్తుగా భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది.